# మహానటి సావిత్రి కి నివాళి



ఒకనాటి మహానటి సావిత్రి
ఎప్పటికి మహానటి మనందరికీ
నటిగానే తెలుసు మనకు సావిత్రి
ఆమె నిజ జీవితం తెలుసు కొందరికి.

నటనలో ఆమెకు ఆమే సాటి
కనులతోనే చూపును భావాలు
ఆమెకు లేరు ఎవరు పోటి
నడకలో కనిపించును సొగసులు.

పోషించగలదు ఏ పాత్రనైన
ఇమిడిపోగలదు ఎవరితోనైన
నటించగలదు ఏ దర్శకుడుతోనైన
గెలిపించగలదు ఏ సినిమానైన.





ఆమెలో ఉన్నది నటి మాత్రమే కాదు
గొప్ప మానవత్వం కూడా
సహాయానికి ఎప్పుడు కాదనలేదు
తను కష్టాలలో ఉన్నప్పుడు కూడా.

ఆమె ఒక్కొక్క చిత్రం మరవలేనిది
ఆమె ఒక్కొక్క పాత్ర నిలిచిపోతుంది
మన మనసులలో చిరకాలం
అహభావాలలో ఆమె అతి సుందరం.



ఆ యొక్క మహానటి జీవితాన్ని
మనకు పరిచయం చేసింది, చిత్రం “మహానటి”
తెలుసుకున్నాం ఆమె ఇతర కోణాల్ని
ఇదే ఆ మహానటి కి మా హృదయపూర్వక నివాళి.

మహానటి సావిత్రి గారికి అంకితం ఈ చిరుకవిత
అభిమాని గిరీశ్